


నవభూమి వరంగల్ అనుబంధం

14 నవంబర్,2024 గురువారం పేజీలు:5

www.epaper.navabhoomi.in


## తొర్రూరు పట్టణాన్ని రోల్ మోడల్

# తీర్చిదిద్దుతాం

- పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి
- తొరూరు ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన





**తొర్రూరు:-నవభూమి:** అంచెలంచెలుగా ఎంతో అభివృద్ధి చెందుతున్న తొర్రూరు పట్టణాన్ని రోల్ మోడల్ గా తీర్చి దిద్దారు తామేనని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. బుధవారం తొర్రూర్ పట్టణంలోని మున్సిపాలిటీ ఆరవ వార్డులో టియుఎఫ్ఐడిసి సుమారు 1కోటి నిధులతో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మాట్లాడుతూ తొర్రూరు పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ మంగళంపల్లి రామచంద్రయ్య, తొర్రూరు వ్యవసాయ మార్కెట్ చైర్మెన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి, వైస్ చైర్మన్ జినుగు సురేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, విజయపాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్, మండల అధ్యక్షులు సంచు సంతోష్, నరేందర్ రెడ్డి, మరియు మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు, పార్టీ సీనియర్ నాయకులు, యూత్ నాయకులు, పాల్గొన్నారు.





## గ్రూప్-3 పరీక్షను పగడ్బందీగా

# నిర్వహించాలి

- పరీక్ష ప్రారంభానికి ఉదయం మధ్యాహ్నం అరగంట ముందే గేట్లు మూసివేత
- గ్రూప్-3 పరీక్షకు 16 కేంద్రాల్లో 5446 మంది అభ్యర్థుల హాజరు
- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్



**జనగామ నవభూమి ప్రతినిధినవంబర్(13)** జిల్లాలో గ్రూప్ -3 పరీక్షను అధికారులు పక డ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ ఆదేశించా రు.బుధవారం, జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్(స్థానికసంస్థలు )పింకేష్ కుమార్ గ్రూప్ 3 పరీక్ష బయోమెట్రిక్ విధా నంపై చీఫ్ సూపరింటెండెంట్లు, బయోమెట్రిక్ అధికారులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా అదనపు కలె క్టర్ మాట్లాడుతూ(1,364)గ్రూప్-3పోస్టుల కు గాను మూడుపేపర్లవారీగా ఈనెల 17వ తేదీన ఉదయం 10 గంటల నుంచి 12:30 గంటల వరకు పేపర్ -1 పరీక్ష, మధ్యాహ్నం 3 గంటల నుంచి 5:30 గంటల వరకు పేపర్ 2 పరీక్ష, అలాగే 18వ తేదీన ఉదయం 10 గంటల నుంచి 12:30 గంటల వరకు పేపర్ -3 పరీక్ష జరగనుందని తెలిపారు. జిల్లాలో మొత్తం(5446)మంది అభ్యర్థులు(16)పరీక్ష కేంద్రాల్లో ఈ గ్రూప్-3 పరీక్షకు హాజరుకానున్నట్లు వివరించారు. అలాగే చీఫ్సూపరింటెండెంట్లు(16)డిపార్ట్మెంటల్ అధికారులు(16)అబ్జ ర్వర్లు(16)ఫ్లయింగ్ స్క్వాడ్ లు నలుగురు, బయోమెట్రిక్అధికారులు(43),ఐడెంటిఫికేషన్ అధికారులు(55)నాలుగు రూట్లలో నలు గురు రూట్ అధికారులనునియమించినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ పరి కరాలు, మొబైల్ఫోన్లను అనుమతించరాదన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద ఉన్న జిరాక్స్ సెంటర్లను మూసివేయాలన్నారు. పరీక్ష సమయానికి144 సెక్షన్ అమల్లోఉంటుందని తెలిపారు. వందశాతం బయోమెట్రిక్ అటెం డెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలని ఆదేశిం చారు. పరీక్ష హాల్లో పరీక్షప్రారంభానికి ముందే ఓఎంఆర్ షీట్పై ఇన్విజిలేటర్లుపరీక్షార్థులకు అవగాహన కల్పించాలన్నారు. ఓఎంఆర్ షీట్లో అత్యంత జాగ్రత్తగా అభ్యర్థులు వారి వివరాలను కేటాయించిన ఆయా బ్లాకుల్లో తప్పులులేకుండా నమోదుచేసేలా చూడా లని తెలిపారు. అభ్యర్థులకుకీలక సూచనలు పరీక్షార్థులు హాల్ టికెట్ ను ఏ4 సైజ్ పేపర్ లో కలర్ ప్రింట్ తీసుకోవాలని సూచించారు. హాల్ టికెట్ పై అభ్యర్థులు తమ తాజా పాస్ పోర్టు ఫోటోను అతికించాలన్నారు. డౌన్లోడ్ చేసిన హాల్ టికెట్ పై ఫోటో సరిగా ముద్రించి లేకుంటే, అభ్యర్థి గెజిటెడ్ అధికారి లేదా చివరగా చదువుకున్న విద్యాసంస్థ ప్రిన్సిపల్ అటెస్ట్ తో మూడు పాస్ పోర్టు ఫోటోలతో పాటు వెబ్సైట్లో పొందుపరిచిన ధ్రువీకరణ పత్రాన్నిపూర్తిచేసి ఇన్విజిలేటర్కు అందించా లని తెలిపారు. పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలని,పరీక్ష ప్రారంభానికి అరగంట ముందేగేట్లుమూసివేస్తామని,పరీక్షరాసేఅభ్య ర్థులు చెప్పులుమాత్రమేధరించాలని, అభర ణాలు ధరించరాదని సూచించారు. మాల్ ప్రాక్టీస్కుపాల్పడితే చట్టపరమైనకఠిన చర్య లు తీసుకుంటామని స్పష్టంచేశారు. అభ్య ర్థులు ఆందోళనకు గురికావద్దని, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపా రు. అంతకుముందుబయోమెట్రిక్ విధానంపై అధికారులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ ఇచ్చి అవగాహన కల్పించారు. ఈసమీక్షసమావేశంలోకలెక్టరేట్ఏఓమన్సూరీ, తదితరులు పాల్గొన్నారు

## పాలకుర్తి యూపీహెచ్సిని ఆకస్మిక తనిఖీ చేసిన డిఏంహెచ్ఓ



**పాలకుర్తి నవభూమి నవంబర్ (13)** పాలకుర్తి మండలంలోని యుపిహెచ్సి కేంద్రా న్ని, డిఏంహెచ్ఓ మల్లిఖార్జున్ బుధవారం ఆకస్మిక తనిఖీ చేసారు. పెండింగ్‌లో ఉన్న ఇమ్యునైజేషన్ బకాయిలు,సాధారణ డెలివరీలు,ఆభాకార్డ్‌లు,కేంద్రంలో ఎన్సిడి స్క్రీనిం గ్ పూర్తి చేయాలని ఆదేశించారు.ఈకార్య క్రమంలో మండలవైద్యాధికారి డాక్టర్ సిద్ధార్థ రెడ్డి,డాక్టర్ స్ఫూర్తి, స్పందన, సూపర్‌వైజర్లు, అన్ని పిహెచ్‌సిల సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు నల్ల శ్రీరాములు



**పాలకుర్తి నవభూమి నవంబర్ (13)** దేవరుప్పుల మండలం మన్ పహాడ్ గ్రామా నికి చెందిన కాంగ్రెస్పార్టీసీనియర్నాయకుడు చీకటి యాకయ్యరేణుకాదంపతులకూతురు వివాహం యాదాద్రి భువనగిరి జిల్లాలోని మోత్కూర్ నియోజక వర్గ మండల కేంద్రం లోని ఫంక్షన్ హాల్లో బుధవారం జరిగింది. ఆ వివాహానికి దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్ల.శ్రీరాములు ముఖ్య అతిథు లుగా హాజరై నూతనవధూవరులను ఆశీర్వ దించినారు.ఈకార్యక్రమంలో దేవరుప్పుల మండల నాయకులు బోనగిరి యాకస్వామి ఓడపెల్లి రవీందర్రెడ్డి,రాజుల. రమేష్.పునిగిల్ల వెంకన్న,దూడ్డుల.సత్తయ్య,ఎన్ఎస్యుఐ మండల అధ్యక్షులు కొంగారి ఉమేష్ చింత నిఖిల్,జనగామ జిల్లా సోషల్మీడియా కోఆర్డి నేటర్ యూత్ కాంగ్రెస్ మాసంపెల్లి సాత్విక్ పటేల్ పటేల్ ,తదితరులు పాల్గొన్నారు

## దూలం శ్రీనివాస్‌ను పరామర్శించిన మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు

**తొర్రూరు–నవభూమి:** మండలంలోని అమ్మాపురం గ్రామానికి చెందిన ఐజేయు జాతీయ కౌన్సిల్ సభ్యులు దూలం శ్రీనివాస్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. రోడ్డు ప్రమాదంలో శ్రీనివాస్ గాయపడి హన్మకొండలో ఓ ప్రయివేటు హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆసుపత్రికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని, వైద్యులను అడిగి తెలుసుకొని వారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులని కోరారు.



### మహబూబాబాద్-బయ్యారం రోడ్డులో

# రెండు లారీల ఢీ

- క్రేన్‌లు, జెసిబిలు, గ్యాస్ కట్టర్ల సహాయంతో డ్రైవర్లను సురక్షితంగా కాపాడిన పోలీసు సిబ్బంది
- కురవి ఎస్.ఐ సతీష్ నేతృత్వంలో నాలుగు గంటల పాటు రెస్క్యూ ఆపరేషన్
- పోలీసుల సమయస్ఫూర్తికి, సేవా భావానికి ప్రశంసలు








**మహబూబాబాద్ టౌన్ నవంబర్ 13 నవభూమి ప్రతినిధి:** మంగళవారం రాత్రి 10 గంటల సమయంలో మహబూబాబాద్–బయ్యారం రోడ్డులో రెండు లారీలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఇరువురు లారీ డ్రైవర్లు లోపలే ఇరుక్కుపోయారు. పరిస్థితి అత్యంత క్లిష్టంగా ఉండటంతో కురవి ఎస్.ఐ. గంద్రాతి సతీష్ ఆధ్వర్యంలో రక్షణ చర్యలు చేపట్టారు.పోలీసులు క్రేన్లు, జెసిబి లు, గ్యాస్ కట్టర్లు సహాయంతో నాలుగు గంటల పాటు రెస్క్యూ ఆపరేషన్ నిర్వహించి డ్రైవర్లను సురక్షితంగా బయటకు తీశారు. ప్రమాదాన్ని నివారించేందుకు డీజిల్ ట్యాంక్ పగిలిన నేపథ్యంలో ఫైర్ ఇంజిన్‌ను కూడా రంగంలోకి దించారు.ఘటన ప్రాంతంలో ట్రాఫిక్ క్లియర్ చేసి రోడ్డు ప్రయాణికులకు సౌకర్యం కల్పించారు.ఈ ఆపరేషన్‌లో ఎస్.ఐ. సతీష్‌తో పాటు హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, కానిస్టేబుల్ హరిబాబు, కానిస్టేబుల్ రమేష్ లు తీవ్రంగా శ్రమించి డ్రైవర్లను ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా పోలీసుల స్పందన పట్ల తోటి డ్రైవర్లు, ప్రయాణికులు ప్రశంసలు కురిపించారు.ఈ ఘటనలో ప్రాణాలను ప్రమాదం నుండి కాపాడిన కురవి పోలీస్ సిబ్బంది సమయస్ఫూర్తి, సేవా భావానికి ప్రశంసల వెల్లువ వెల్లువెత్తింది.

## ఉపాధ్యాయులపై సర్వే ఒత్తిడి తగ్గించాలి: టిపిటిఎఫ్ వినతి

**మహబూబాబాద్ టౌన్ నవంబర్ 13 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) మహబూబాబాద్ మండల శాఖ, నవంబర్ 9న ప్రారంభమైన సమగ్ర సర్వేలో ఉపాధ్యాయులు ఎటువంటి ఒత్తిడి లేకుండా, స్వేచ్ఛగా సర్వేను పూర్తి చేసేలా చూడాలని కోరుతూ, మహబూబాబాద్ ఎంపీడీవోకి వినతిపత్రం సమర్పించింది.ఈ సందర్భంగా టిపిటిఎఫ్ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి రాచకొండ ఉపేందర్ మాట్లాడుతూ, ఉపాధ్యాయులు సర్వే పూర్తి చేయడానికి కష్టపడి పనిచేస్తున్నారు. అయితే, ప్రస్తుత పరిస్థితుల్లో అధికారులు ఎన్యుమరేటర్లను రోజుకు 15 నుంచి 20 కుటుంబాలను సర్వే చేయమని ఒత్తిడి చేస్తున్నారు. ఒక్కో కుటుంబానికి సగటు 30 నిమిషాలు పట్టడం వల్ల మధ్యాహ్నం 1 గంట నుంచి సాయంత్రం 5 గంటల వరకు గరిష్టంగా 8 కుటుంబాలకే సర్వే చేయడం సాధ్యమవుతోంది. సెలవు దినాలతో కలిపి రోజుకు సగటున 10 కుటుంబాలను సర్వే చేసినా, 10 రోజుల్లో 100 కుటుంబాలు మాత్రమే పూర్తి చేయగలుగుతారు. అందువల్ల 100 కంటే ఎక్కువ కుటుంబాలు కేటాయించిన వారిని తగిన సాయం చేయడం, లేదా కుటుంబాల సంఖ్యను తగ్గించడం, లేదా గడువును పొడిగించాల్సిన అవసరం ఉంది అని ఆయన పేర్కొన్నారు. ప్రతీ రోజు పూర్తి చేసిన సర్వే ఫారాలను అదే రోజు సమర్పించమని శిక్షణ సమయంలో చెప్పకపోయినా, ఇప్పుడు దాన్ని కోరుతుండటం వల్ల తప్పిదాలు జరిగే అవకాశం ఉందని ఉపేందర్ చెప్పారు. క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిగణనలోకి తీసుకోకుండా టార్గెట్‌లు పెట్టడం, ప్రతీ రోజు ఫారాలు తీసుకురమ్మనడం వల్ల తప్పులు జరిగే ప్రమాదం ఉంది. అలా జరిగితే తిరిగి దానికి ఎన్యుమరేటర్లే బాధ్యత వహించాల్సి వస్తుంది. అందువల్ల ఈ పద్ధతులను నిలిపివేసి, సర్వే పూర్తిచేయడానికి ఎన్యుమరేటర్లకు ఒత్తిడి లేకుండా స్వేచ్ఛా వాతావరణం కల్పించాలి అని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ మండల శాఖ అధ్యక్షులు ఘనపురం బిక్షపతి, సీనియర్ నాయకులు బానోత్ రవీందర్, కడారి మల్లికార్జున్ పాల్గొన్నారు.



## శ్రీవాణిని ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

### మాజీ మంత్రి ఎర్రబెల్లి.దయాకర్ రావు



**పాలకుర్తి నవభూమి నవంబర్ 13:** జిల్లాలోని దేవరుప్పుల మండలం మాద పురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ గ్రామ పార్టీకార్యదర్శి సొమాచారి కూతురునూతన వస్త్ర,ఫలపుష్పాలంకరణ మహోత్సవం వేడుకకు,బుధవారంమాజిమంత్రిఎర్రబెల్లి.దయా కర్ రావు హాజరై శ్రీవాణినీ ఆశీర్వదించినారు ఈకార్యక్రమంలో మండల గ్రామ పార్టీ బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## కొడకండ్ల మండల కాంగ్రెస్ కార్యకర్తలఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పాలకుర్తి ఎమ్మెల్యే



**పాలకుర్తి నవభూమి నవంబర్ 13:** జిల్లాలోని కొడకండ్ల మండలంలో బుధవారం నిర్వహించిన కాంగ్రెస్కార్యకర్తలఆత్మీయ సమేళనంలో పాలకురి ఎమ్మెల్యేమామీడాల.యశస్వినీరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. కార్యకర్తలే కాంగ్రెస్పార్టీకి పట్టు కొమ్మలనీ గ్రామాల్లోసోషల్మీడియాకోఆర్డినెటర్లనుప్రోత్సహించండనీతెలిపారు.ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్న ప్రతిపక్షాలకు దీటైన జవాబు చెప్పాలనీ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులందరినీ గెలిపించుకుందాం అన్నారు.కొత్త,పాతఅనే తేడాలేకుండా అంద రం కలిసికట్టుగా పనిచేయాలనీ కులగణన సర్వేకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా సహకరించాలన్నారు.ఈకార్య క్రమంలో మండలపార్టీఅధ్యక్ష కార్యదర్శులు, మండల పార్టీ సీనియర్ నాయకులు, పట్టణ నాయకులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, సోషల్ మీడియా నాయకులు, తదితరులు, పాలగొన్నారు..

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**తొర్రూరు -నవభూమి:** పట్టణ కేంద్రంలోని ప్రముఖ వ్యాపారవేత్త మిత్ర శీను కవిత దంపతుల కుమారుడు అజయ్ కుమార్ నూతన దంపతులను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆశీర్వదించారు. పట్టణ కేంద్రం చెందిన ప్రముఖ వ్యాపారవేత్త (మిత్ర) శ్రీను, కవిత దంపతుల కుమారుడు అజయ్ కుమార్ - శ్రీలేఖ గార్ల వివాహం ఇటీవల జగిత్యాలలో జరగగా బుధవారం తొర్రూర్ పట్టణ కేంద్రం లోని వారి స్వగృహంలో నూతన వధూవరులను ఆశీర్వదించారు. మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు వెంట తోరూర్ మండల, పట్టణ నాయకులు పాల్గొన్నారు.



### సమగ్ర ఇంటింటి కుటుంబ

# సర్వేలో వేగం పెంచాలి

- పత్తి కొనుగోలు వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్ లో నమోదు చేయాలి
- ధాన్యంకొనుగోలు ,సమగ్రఇంటింటి కుటుంబ సర్వే,పత్తిపరిశ్రమను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ
- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా



**జనగామ నవబూమి ప్రతినిధినవంబర్(13)** జిల్లాలోని సమగ్రఇంటింటికుటుంబ సర్వేను వేగవంతం చేయాలనీ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ బుధవారం బచ్చన్నపేట మండలంలోని తమ్మడపల్లి గ్రామంలోసమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణతీరును పరిశీలించారు. ఎన్యూమరేటర్లు సర్వే చేసే విధానం, ఫార్మ్లో నమోదు చేసే ప్రక్రియను పరిశీలించి, గ్రామపరిధిలో(280)గృహాలున్నాయని, వీటిని రెండు ఎన్యూమరేషన్ బ్లాకులుగా విభజించి సర్వే చేసేందుకు ఇద్ద రు ఎన్యూమరేటర్లను నియమించినట్లుతెలిపారు.ఇప్పటివరకు (108) కుటుంబాల సమగ్ర సమాచారాన్ని సేకరించామని, సర్వేప్రక్రియలో మరింత వేగం పెంచాలని సిబ్బందికి సూచించారు. అలాగే అదేమండలంలో నితమ్మడపల్లి లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి, ఆకస్మిక తనిఖీచేశారు.ఈసందర్భంగా సన్న, దొడ్డురకం ధాన్యం ఇప్పటివరకు ఎంత కొనుగోలు చేశారనీ? ఇంకాఎంతధాన్యం కేంద్రాల కు వచ్చేఅవకాశం ఉందని?కేంద్రనిర్వాహకు లను అడిగితెలుసుకున్నారు.రైతులు కేంద్రంలో ఆరబోసిన ధాన్యం తేమశాతాన్ని ప్రతి రోజూ తనిఖీచేస్తూ, రైతులు ఎక్కువ రోజుల వరకు వేచిచూడకుండా తేమ శాతం రాగానే కాంటాపూర్తిచేసి,మిల్లుకు వెంటనేతరలించా లని సిబ్బందికిసూచించారు. తేమ శాతానికి అనుగుణంగా రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేలా విస్తృతస్థాయిలో వారికి అవగాహనకల్పించాలన్నారు. అనం తరం జిల్లాలోని ఓబుల్ కేశ్వాపూర్ గ్రామ పరిధిలోగల శ్రీవేంకటేశ్వర కాటన్ ఇండస్ట్రీస్ ని పర్యవేక్షించారు.ఈసందర్భంగా పత్తితేమ శాతం,నాణ్యతనుపాటించాలని,రైతులు,పత్తి కొనుగోళ్ళ వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయాలని తెలిపారు.ఈ తనిఖీలో కలెక్టర్ వెంట డీఏఓ రామారావు నాయక్, డీఎంఓ నరేందర్, తహసిల్దార్ ప్రకాష్ రావు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల కేటాయింపు

- జిల్లాలో అంబేద్కర్ స్టడీ సర్కిల్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం
- ఎస్సీ ఎస్టీ కేసుల పరిష్కారంలో సత్వర చర్యలు చేపట్టాలి
- ఎస్సీ ఎస్టీ కేసులను 15 రోజుల్లో పరిష్కరించి నివేదిక అందజేయాలి
- తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య



**మహబూబాబాద్ టౌన్ నవంబర్13 నవభూమి ప్రతినిధి:** మహబూబాబాద్ జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ సమస్యల పరిష్కారానికి, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయన అధికారులను 15 రోజుల్లో కేసులను పరిష్కరించి, నివేదికను కమిషన్ కు అందజేయాలని ఆదేశించారు.బుధవారం మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ఎస్సీ ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య భూ సమస్యలు, అట్రాసిటీ కేసుల పరిష్కారంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రెవెన్యూ, పోలీస్, సాంఘిక సంక్షేమ, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్, డీఆర్డీవో, ట్రైబల్ వెల్ఫేర్, వైద్య, విద్యాశాఖలు సహా పలు శాఖల అధికారులు హాజరయ్యారు.ఈ సమావేశానికి విచ్చేసిన ఎస్సీ ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్యను జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ మొక్కను అందజేసి సత్కరించారు. సమావేశంలో ముందుగా ప్రజాకవి కాళోజి నారాయణరావు వర్ధంతి సందర్భంగా, కాళోజి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలు జల్లుతూ అంజలి ఘటించారు.సమస్యలపై సమీక్ష:జిల్లాలో నమోదైన అట్రాసిటీ కేసుల పురోగతిని ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, ఇతర అధికారులతో చర్చించారు. కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య ఎస్సీ ఎస్టీ కేసుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని, బాధితులకు పరిహారం అందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం తప్పనిసరిగా నిర్వహించాలని పేర్కొన్నారు.సివిల్ రైట్స్ డే ఆవశ్యకత:సివిల్ రైట్స్ డే నిర్వహణకు సంబంధించిన కార్యక్రమాలను తహసీల్దార్, ఎస్సై స్థాయిలో రూపొందించాలని, గ్రామాల స్థాయిలో సివిల్ రైట్స్ డే కు అన్ని కులాల ప్రజలను హాజరయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ అవగాహన కార్యక్రమాల్లో భూ సమస్యలు, మూఢనమ్మకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.అంబేద్కర్ స్టడీ సర్కిల్ ఏర్పాటుకు ప్రతిపాదనలు:జిల్లాలో అంబేద్కర్ స్టడీ సర్కిల్ ఏర్పాటు చేసి, విద్యార్థులకు పోటీ పరీక్షలకు సన్నద్ధం అవ్వడానికి అనుకూలమైన వాతావరణం కల్పించేందుకు ప్రతిపాదనలు పంపాలని సూచించారు.భూమి సమస్యలు, అట్రాసిటీ కేసులపై చట్ట ప్రకారం త్వరితగతిన పరిష్కారం సాధించేందుకు చర్యలు తీసుకోవాలని, బాధితుల సమస్యలపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఎస్సీ ఎస్టీల సమస్యలను కమిషన్ ద్వారా ఎల్లప్పుడూ పరిష్కరించేందుకు అండగా ఉంటామని బక్కి వెంకటయ్య స్పష్టం చేశారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, తొర్రూరు ఆర్డీవో గణేష్, మహబూబాబాద్ ఆర్డీవో కృష్ణవేణి, ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు నునావత్ రాంబాబు నాయక్, కొంకటి లక్ష్మీనారాయణ, జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు గుండాల నరసయ్య, కే.సంజీవరావు, పి. సుధాకర్, గుగులోతు కిషన్ నాయక్, పి. అశోక్ కుమార్, అదనపు ఎస్పీ చేన్నయ్య, జెడ్పి సీఈవో పురుషోత్తం, డి ఆర్ డి ఓ మధుసూదన్ రాజు, డి సి ఓ వెంకటేశ్వర్లు, డి హెచ్ ఓ మరియన్న, సి పి ఓ సుబ్బారావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నరసింహస్వామి, డి పి ఓ హరిప్రసాద్, వివిధ శాఖల అధికారులు, తహసీల్దార్లు, ఎస్సీ ఎస్టీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.





# సనాతన ధర్మం జోలికి వస్తే సహించేది లేదు

## తెలంగాణలో నన్ను ఆపే మగాడు ఇంకా పుట్టలేదు.మహిళ అఘోరీ సంచలన వ్యాఖ్యలు

## తెలంగాణలో శివ తాండవం జరుగబోతుందని, ఆడపిల్ల మీద చేయి వేసిన వాడి మర్మాంగాలు కోసేస్తానన్న అఘోరి



**జయశంకర్ భూపాలపల్లి, నవంబర్ 13 నవభూమి ప్రతినిధి:**తెలంగాణకు అఘోరీ తిరిగి శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ కాలనీకి చేరుకుంది.ఇటీవల ధ్వంస మైన నవగ్రహ విగ్రహాలను సందర్శించింది.అఘోరీని చూడడానికి జనాలు పెద్ద ఎత్తున చేరుకున్నారు.జనాలను కంట్రోల్ చేసేందుకు పోలీస్ లు భారీ బందోబస్తు ఏర్పాట్లు చేశారు. హిందూ ధర్మం రక్షణ కోసం పోరాడుతుంటే తనను అడ్డుకోవడం ఎంతవరకు సమంజసం అని అఘోరీ మండిపడ్డారు.హిందూ దేవాలయాలు, ఆడపిల్లలపై అఘాయిత్యాలకు నిరసనగా తాను ఆత్మాహుతి చేసుకుంటా అని మరోసారి సంచలన వ్యాఖ్యలు చేసింది.శివ తాండవం చేస్తానంటూ ఇటీవల ఆర్టీవీతో అఘోరీ మాట్లాడింది.సనాతన ధర్మం జోలికి వస్తే తాను సహించను అని తెలిపింది.ఎక్కడ ఆడపిల్ల కి అన్యాయం జరిగితే అక్కడ తానుంటా అని పేర్కొంది.అంతేకాకుండా తెలంగాణలో తనను అపే మగాడు ఇంకా పుట్ట లేదని సంచలన వ్యాఖ్యలు చేసింది.తెలంగాణలో శివ తాండవం జరుగబోతుందని ఆడపిల్ల మీద చేయి వేసిన వాడి మర్మాంగాలు కోసేస్తా అని అఘోరీ పేర్కొంది.తెలంగాణలో ఆలయాలు ధ్వంసం అవుతుంటే ప్రభుత్వం ఏం చేస్తుంది అని మండిపడింది.మరోవైపు పవన్ కళ్యాణ్ కూడా సనాతన ధర్మం కోసం పోరాడుతున్నారని,అయితే ఆయన నుంచి తనకు ఎటువంటి సందేశం ఇంకా అందలేదని అఘోరీ చెప్పుకొచ్చింది.దీంతో ఆమె వ్యాఖ్యలు నెట్టింట వైరల్ అవుతున్నాయి.ఇదిలా ఉండగా మరోవైపు ఆమె ఓ వీడియో రిలీజ్ చేసింది. బెల్లంపల్లి లో నిర్వహించే లక్ష దీపాల మహోత్సవానికి తరలిరండి అని ఆ వీడియోలో పేర్కొంది.సనాతన ధర్మాన్ని కాపాడే బాధ్యత మనందరిపై ఉందని తెలిపింది.స్త్రీలపై దాడులను ఆపే శక్తి మన దగ్గర ఉందని చెప్పుకొచ్చింది.గో హత్యలను నివారించేందుకు ప్రతి ఒక్కరం పోరాడుదాం అని పేర్కొంది.

# సమగ్ర కుటుంబ సర్వేను పరిశీలించిన మండల పంచాయతీ అధికారి

**కాటారం,నవంబర్ 13 నవభూమి ప్రతినిధి:** కాటారం మండలంలోని 24 గ్రామ పంచాయతీ లలో ఐదవరోజు సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ను విజయవంతంగా నిర్వహించారు.బుధవారం రోజున కాటారం గ్రామ పంచాయతీ లో నిర్వహిస్తున్న ఇంటింటి కుటుంబ సర్వేను కాటారం మండల పంచాయతీ అధికారి వీరస్వామి సందర్శించి సర్వే చేస్తున్న పనితీరును పరిశీలించారు.సర్వేలో ఎదురు అవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై ప్రజల్లో ఉన్న సందేహాలను నివృత్తి చేయాలని ఎన్యుమరేటర్లకు సూచించారు. సామాజిక,ఆర్థిక,విద్య,ఉపాధి, రాజకీయ,కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ను పగడ్బంధీగ నిర్వహించాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో కాటారం మండల పంచాయతీ అధికారి వీరస్వామి, ఎన్యుమరేటర్లు,గ్రామ పంచాయతీ కార్యదర్శి శకీర్ ఖాన్,సిబ్బంది పాల్గొన్నారు.



# గ్రూప్-3 పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి



**జయశంకర్ భూపాలపల్లి, నవంబర్ 13 నవభూమి ప్రతినిధి:**నవంబర్ 17,18 తేదీల్లో టిజిపిఎస్సి నిర్వహించనున్న గ్రూప్-3 పరీక్ష ప్రశాంతంగా పగడ్బందీగా నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు చేయాలని టిజిపిఎస్సి కమిషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి,కార్యదర్శి నికోలస్ తెలిపారు.గ్రూప్ 3 పరీక్ష నిర్వహణపై బుధవారం టిజిపి ఎస్సి కార్యాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పి,ప్రాంతీయ కో ఆర్డినెటర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 14001 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.5 లక్షల 36 వేల మందికి పైగా అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నట్లు తెలిపారు.దివ్యాన్ లకు 10o2 అర్హతలు కలిగిన అభ్యర్థులను స్క్రైబ్స్ గా నియమించాలని, స్క్రైబ్స్ నోడల్ అధికారి, అదనపు కలెక్టర్ ప్రొసీడింగ్స్ జారీ చేయాలని అన్నారు.పరీక్షా కేంద్రంలోకి అభ్యర్థులను నిశిత తనిఖీ చేయాలని, సెల్ ఫోన్స్,ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదని ఆయన స్పష్టం చేశారు.17వ తేదీన ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పేపర్ 1 ఉంటుందని, పరీక్షా కేంద్రం గేట్లు ఉదయం 9.30 గంటలకు మూసి వేయాలని తెలిపారు. అభ్యర్థులను 8.30 గంటల నుండే పరీక్షా కేంద్రాల్లోకి అనుమతి ఇస్తారని తెలిపారు.అలాగే 17 వ తేది సాయంత్రం 3గంటల నుండి 5.30 గంటల వరకు పేపర్ -2 పరీక్ష ఉంటుందని పరీక్ష కేంద్రం గేట్లు మధ్యాహ్నం 2.30 గంటలకు మూసి వేస్తారని అన్నారు. అభ్యర్థులను 1.30 నుండి అనుమతి ఇస్తారని తెలిపారు.18 వ తేదీన పరీక్షకు ఉదయం 9.30 గంటలకు గేట్లు మూసి వేస్తారని అన్నారు. అభ్యర్థులను ఉదయం 8:30 గంటల నుండి అనుమతిస్తారని తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ఒరిజినల్ ఐడీల తో పరీక్ష కేంద్రంకు రావాలని తెలిపారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం ఏర్పాట్ల పై జిల్లా కో ఆర్డినేటర్,నోడల్ అధికారితో టీజీపీఎస్సీ గ్రూప్-3 పరీక్షలు నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రశాంతంగా పరీక్ష జరిగేలా పగడ్బందీగా ఏర్పాట్లు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.బుధవారం టిజీపీఎస్సీ గ్రూప్-3 పరీక్షల నిర్వహణపై చైర్మన్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కు ఐడిఓసి కార్యాలయం నుండి హాజరయ్యారు.జిల్లాలో పరీక్ష నిర్వహణకు 17 కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.3707 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరవుతున్నట్లు తెలిపారు. 17 మంది పరిశీలకులు,34 మంది బయోమెట్రిక్ ఇన్విజిలేటర్లు,ఒక బయో మెట్రిక్ సూపర్వైజర్,5 రూట్లుగా విభజించి 5 గురు రూటు అధికారులను నియమించినట్లు తెలిపారు. అనంతరం ఐడీఓసి కార్యాలయంలో ఏర్పాటు చేయనున్న స్ట్రాంగ్ రూమును పరిశీలించారు.ఈ సమావేశంలో భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, పరీక్షల ప్రాంతీయ కో ఆర్డినేటర్ వెంకన్న,పోలీస్ నోడల్ అధికారి బోనాల కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల సంక్షేమం నిర్వహించే సంస్థలు

## రిజిస్ట్రేషన్ తప్పనిసరి

## జిల్లా మహిళ శిశు దివ్యాంగుల వయోవృద్ధుల సంక్షేమ అధికారిణి, డి.ఫ్లోరెన్స్

**జనగామ నవభూమిప్రతినిధి నవంబర్13:** జిల్లాలో దివ్యాంగుల సంక్షేమం కోసం నిర్వహించే ఆశ్రమాలు,పాఠశాలలు, వివిధ సంస్థలకు రిజిస్ట్రేషన్ తప్పనిసరని జిల్లామహిళా,శిశు, దివ్యాంగుల,వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారిణి డి.ఫ్లోరెన్స్ బుధవారం ఒక ప్రక .టనలోతెలిపారు. అనుమతులు,రిజిస్ట్రేషన్ లేకుండా ఆశ్రమాలు, పాఠశాలలు, వివిధ సంస్థ లను నిర్వహిస్తే కఠినచర్యలు తప్పవని స్పష్టంచేశారు.దివ్యాంగుల సంక్షేమ చట్టం ప్రకారం రిజిస్ట్రేషన్ కోసం తమ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు మరిన్ని వివరాలకు దివ్యాంగుల టోల్ ఫ్రీ నంబర్ 155326లో సంప్రదించాలని కోరా రు.

# ధాన్యం తూకంలో తేడాలు రావొద్దు

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను విజయవంతం చేయాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్



**జనగామ నవభూమి ప్రతినిధినవంబర్(13)** ధాన్యం కొనుగోలు కేంద్రంలోని తూకంలో ఏలాంటి తేడాలు రావొద్దని,సమగ్ర ఇంటింటి కుటుంబసర్వే విజయవంతంచేయాలనీఅధి కారులకు జిల్లా అదనపు కలెక్టర్( రేవెన్యూ) రోహిత్సింగ్ ఆదేశించారు.బుధవారం, జిల్లా లోని కొడకండ్లమండలంలో కొడకండ్ల, ఏడు నూతుల,నర్సింగాపురం, కడగుట్ట తండా, పోలకొండ గ్రామాల్లో ఐకేపీ, పీఏసీఎస్ల ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లాఅదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్సింగ్ సందర్శించి ఆకస్మికతనిఖీ చేశా రు.ఈసందర్భంగా కేంద్రంలో రైతులు ఆరబో సిన ధాన్యంతేమశాతాన్ని,కొనుగోళ్ళరిజిస్టర్ లను పరిశీలించి, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు. కేంద్రాల్లో సరిపడా గన్ని సంచులు, ప్యాడీ క్లీనర్ లు, టార్పాలిన్లు, సరి పడా అందుబాటులో ఉండాలన్నారు. రైతు లకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, ధాన్యంతూకంలోతేడాలులేకుండాకొనుగోలు చేయాలనికేంద్రనిర్వాహకులకుసూచించారు.అనంతరం అదే మండలంలోని నర్సింగా పురం గ్రామపరిధిలోచేపట్టినసమగ్రఇంటింటి కుటుంబసర్వే నిర్వహణనుపర్యవేక్షించారు.ఈసందర్భంగా ఎలాంటితప్పులకుఆస్కారం ఇవ్వకుండా కుటుంబాల సమగ్ర వివరాలను సేకరించి, జాగ్రత్తగా నమోదు చేయాలని ఎన్యూమరేటర్లకు సూచించారు.జిల్లా ప్రజ లందరూఎటువంటి భయాలుపెట్టుకోకుండా ఈసర్వేలో పూర్తి సమాచారంతో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈపరి శీలనలో అదనపు కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొ న్నారు.

# బడి కంచె తొలగించి కబ్జా చేసి..

**నర్సర్‌పేట, -నవభూమి:** ఖాళీ స్థలం కనిపిస్తే చాలు కబ్జాదారులు చెలరేగిపోతున్నారు.భూముల విలువ పెరగడమే ఇందుకు ప్రధాన కారణం. నర్సంపేట పట్టణంలోని వల్లబ్‌నగర్ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల చుట్టూ ఇనుప కంచెను ఏర్పాటు చేశారు. ఈ ప్రాంతం జాతీయ రహదారికి దగ్గరగా ఉండడంతో భూమికి మంచి డిమాండ్ ఉంది. ఇంకేముంది పాఠశాల స్థలంపై స్థానిక వ్యక్తి కన్ను పడింది. దీంతో పాఠశాల చుట్టూ ఏర్పాటు చేసిన కంచెను సుమారు 20 అడుగుల వెడల్పు తొలగించి పది అడుగుల నిడివితో పాఠశాల గోడను ఆనుకుని రేకులు వేశాడు. దర్జాగా ప్రతి రోజు సాయంత్రం అక్కడ బజ్జీల బండిని నడుపుతున్నాడు. ఇంత జరుగుతున్నా ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు, ఎస్ఎంసీ బాధ్యులు పట్టించుకోకపోవడంతో పలు అనుమానాలకు తావిస్తోంది. అధికారులు స్పందించి చర్యలు చేపట్టి పాఠశాల భూమిని పరిరక్షించాల్సిన అవసరం ఉంది.పాఠశాలకు వెళ్లి పరిశీలిస్తాం ఎంఈవో కొర్ర సారయ్య వల్లబ్‌నగర్ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల స్థలంలో రేకులు వేసిన విషయం మా దృష్టికి రాలేదు. పాఠశాలకు వెళ్లి పరిశీలిస్తాం. స్థలంలోకి చొచ్చుకు వస్తే చర్యలు తీసుకుంటాం.



## మండల విద్యాశాఖ అధికారి బుచ్చయ్య



**తొర్రూరు–నవభూమి:** మండలంలోని మాటేడు, పత్తేపురం పాఠశాలలను తనిఖీ చేసి విద్యార్థుల హాజరుశాతం పెంచాలని మండల విద్యాశాఖ అధికారి మహంకాళి బుచ్చయ్య అన్నారు.బుధవారం మండలంలోని స్థానిక మాటేడు, పత్తేపురంలో ప్రాథమిక పాఠశాలలను మండల విద్యాశాఖ అధికారి మహంకాళి బుచ్చయ్య ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాల విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన అందించాలని, ఉపాధ్యాయులు విధిగా సమయపాలన పాటించాలని ఉపాధ్యాయులకు సూచించారు, పాఠశాలలోని విద్యార్థులను వారి సామర్థ్యాల విద్యార్థులను అడిగి తెలుసుకు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు అదేవిధంగా ఒక పాఠ్యాంశాన్ని బోధించి ఉపాధ్యాయులకు సూచించారు ఈ కార్యక్రమంలో స్థానిక పత్తేపురం పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు సిఆర్పి ఎస్ రమేష్ తదితరులు పాల్గొన్నారు

## క్షుద్ర పూజలు,మూఢ నమ్మకాలను నమ్మవద్దు

### కాటారం సబ్ డివిజన్‌లోని గ్రామాల ప్రజలకు కాటారం డీఎస్పీ జి.రామ్మోహన్ రెడ్డి సూచన



**కాటారం,నవంబర్ 13 నవభూమి ప్రతినిధి:** ఇటీవల గత కొంత కాలంగా కాటారం సబ్ డివిజన్ లోని కొన్ని గ్రామాల్లో గల ప్రతి మూడు రోడ్ల కూడళ్ళలో రాత్రి సమయాల్లో ముగ్గులువేసి పసుపు,కుంకుమలు కలిపిన అన్నం ముద్దలు, నల్లకోడి, ఏదుకోడి,కోడిగుడ్లు, నిమ్మకాయలు, వండిన మాంసం లాంటి వస్తువులను పెడుతూ అమాయక ప్రజలను భయాందోలనలకు గురి చేస్తున్నారని తెలిపారు. అలాంటి వ్యక్తులపైన కఠిన మైన చర్యలు తీసుకుంటామని సూచించారు.అంతే కాక అనారోగ్యంతో ఉన్న ప్రజలను మోసపూరిత మాటలతో నమ్మించి,వారికి క్షుద్ర పూజలు చేసి వారి అనారోగ్యాన్ని గాని, ఆర్థిక,మానసిక బాధలను దూరం చేస్తామని అమాయక ప్రజలకు మాయమాటలు చెపుతున్నారని అన్నారు.సులభంగా డబ్బులు సంపాదించే ఆలోచనతో కొందరు వ్యక్తులు గ్రామాల్లో క్షుద్ర పూజలు చేస్తున్నట్టుగా అక్రమ జీవనోపాధిని ఎంచుకొని వారి పబ్బంగడుపుకుంటూ గ్రామాల్లోని అమాయక ప్రజలను భయ భ్రాంతులకు గురిచేస్తూ వేధిస్తున్నారని సమాచారం ఉందని అలాంటి వ్యక్తులను నమ్మి,వారి మాయ మాటలకూ మోసపోవద్దని ప్రజలకు సూచించారు. అలాంటి వ్యక్తుల గురించి సరైన సాక్ష్యాదారాలతో పోలీసులకు పిర్యాదు చేసినట్లైతే వారిపైన చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని కాటారం డీఎస్పీ జి.రామ్మోహన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేసారు.అంతేకాక అలాంటి వారిని ప్రోత్సహించుతున్న లేదా అనుసరించుతున్న వ్యక్తుల పైన కుడా చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఇటివల మహదేవపూర్ మండలం లో జరిగిన రెండు క్షుద్ర పూజలకు సంబందించిన సంఘటనల్లో నిందితులపై కేసులు నమోదుచేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకున్నాము అని తెలిపినారు.ప్రజలందరూ కూడా శాస్త్రీయమైన ఆలోచనలతో ఉండాలని ఏమైన శారీరక మానసిక పరమైన అనారోగ్య సమస్యలు ఉంటే దైర్యంగా దగ్గర్లోని ఆసుపత్రిలో చూపించు కోవాలని,ఒకవేళ అక్కడ తగ్గకపోతే పెద్ద స్థాయి ఆసుపత్రిలో మాత్రమే చూపించు కోవాలని,అలాకాక ప్రజలు క్షుద్ర పూజల కొరకు క్షుద్ర పూజారులను సంప్రదించవద్దు అని,వారి వల్ల ఎలాంటి అనారోగ్యాలు తగ్గవని,పైగా అలాంటి వారి మాటలు నమ్మి ఆర్థికంగా నష్టపోయి,శారీరకంగా అనారోగ్యాన్ని పెంచుకొని ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని కాటారం డీఎస్పీ జి.రామ్మోహన్ రెడ్డి సూచించారు.

## బాలల హక్కుల పరిరక్షణకై పాటుపడాలి









**తొర్రూరు–నవభూమి:** బాలలు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉన్నప్పుడే సమాజంలో భవిష్యత్ తరాలు పటిష్ఠంగా నిర్మించబడతాయని అందుకు రాజ్యాంగం బాలల అభ్యున్నతికి కల్పించిన హక్కులను ప్రతి ఒక్కరూ సవ్యంగా పాటిస్తే సరిపోతుందని చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరమ్ జిల్లా ఇంచార్జీ దొనికెన కుమారస్వామి అన్నారు. నవంబర్14న చిల్డ్రన్స్ డే సందర్భంగా బుధవారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని వివిధ పాఠశాలల్లో బాలల హక్కులపై పలు చైతన్య కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా సిద్దార్థ హై స్కూల్ లో సమాజాభివృద్ధిలో బాలల పాత్ర అనే అంశంపై వ్యాసరచన పోటీ, వికాస్ హై స్కూల్ లో సాహస బాలలు-స్ఫూర్తి సందేశాలపై వక్తృత్వ పోటీలు, సెయింట్ సావియో హై స్కూల్ లో సాంప్రదాయబద్ధమైన బాలల గేయాలపై పాటల పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అద్యక్షుడు ముత్తినేని జయప్రకాశ్, ట్రస్మా తొర్రూరు మండల అద్యక్షుడు తాళ్ళపెల్లి రమేష్ గౌడ్,మొగుళ్ళ రవీంద్రనాథ్, వేణుమాధవ్, ప్రభాకర్, భానుచందర్, నాగరాజు, గోపాల్, రాఘవరెడ్డి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, పాఠశాలల బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈశా ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామీణ క్రీడా కారులను పోటీలు

### జిల్లా యువజన క్రీడల అధికారి,వెంకట్ రెడ్డి

**జనగామ నవభూమిప్రతినిధినవంబర్(13)** గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సాహించుటకు ఈశా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల16న పురుషులకు వాలీబాల్,17నమహిళలకు త్రోబాల్ క్రీడలనందు పట్టణంలోని ధర్మకంచ మినీస్టేడియంనందు పోటీలునిర్వహిస్తారనీ జిల్లాయువజనక్రీడలు అధికారి,వెంకట్ రెడ్డి తెలిపారు(1)వాలీబాల్ పురుషులు పోటిలో పాల్గొనే వారి వయస్సు14సంపైబడిగ్రామీణ ప్రాంత వాసులై, టీం మెంబెర్స్ అందరు ఒకే గ్రామానికి చెందినవారై ఉండాలన్నారు.(2.) త్రోబాల్(మహిళలు) పోటిలో పాల్గొనే వారి వయస్సు ఒకటీంలో 13 సం.నుండి 21 సం. మద్యవయస్సు ఉన్నవారుముగ్గురుఉండవ లెనన్నారు. మిగితావారు 21సంపైబడి ఉండ వలెననీ గ్రామీణప్రాంతవాసులై,టీంమెంబెర్స్ అందరు ఒకే గ్రామానికి చెందిన వారై ఉండా లనీతెలిపారు. క్రీడా పేరు మొదటి బహుమతి..రెండవ బహుమతి.. మూడవ బహుమతి.. నాల్గోవ బహుమతిలుఉంటాయనితెలిపారు వాలీబాల్, రూ9,000 రూ6,000రూ. 3,000/-,రూ2,000త్రోబాల్, రూ5,000/రూ. 3,000/- రూ2,000రూ1, 500లనుఇవ్వబడినన్నారు పైనచూపిన క్రీడలలో పాల్గొనేవారుఉదయం 8.00గంటలకు ధర్మకంచలోని,మినీస్టేడియం లో ఈశా ఫౌండేషన్ వారవద్ద పేరు నమోదు చేసుకోవలెననీ తెలిపారు.ఇట్టి అవకాశాన్ని గ్రామీణప్రాంత క్రిడాకారులు వినియోగించు కోవలసినదిగా కోరుతూ ఇతర సమాచారం కొరకు ఈశా ఫౌండేషన్ వారి నెం.824758 7655, 9177455979లను సంప్రదించవలే ననీజిల్లాయువజన, క్రీడలఅధికారి,వెంకట్ రెడ్డి తెలిపారు.

## కార్తీక అఖండ జ్యోతి దీపోత్సవ వేడుకలకు

### మంత్రి సురేఖను ఆహ్వానించిన యశస్వినీరెడ్డి



**పాలకుర్తి నవభూమి నవంబర్ 13:** రాష్ట్ర అటవీ,పర్యావరణ,దేవాదాయ ధర్మా దాయశాఖల మంత్రి కొండా సురేఖను కార్తీక అఖండజ్యోతి దీపోత్సవ వేడుకలకు ఆహ్వా నించినట్లు పాలకుర్తి ఎమ్మెల్యే మామీడాల యశస్వినీరెడ్డి తెలిపారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,హన్మకొండలోని రాం నగర్లో నివాసముంటున్న మంత్రి సురేఖను మర్యాద పూర్వకంగా కలవడం జరిగిందనీ తెలిపారు.నవంబర్15నకార్తీకపౌర్ణమిపండు గను పురస్కరించుకునిపాలకుర్తిసోమేశ్వరా లయంలో దక్షిణభారతదేశంలోని మూడో అఖండ జ్యోతి,కార్తీక దీపోత్సవ వేడుకలకు మంత్రిని ఆహ్వానించినట్లు తెలిపారు.అనం తరం మంత్రికి పుచ్చగుచ్చాన్ని ఆంధజేస్తూ పాలకుర్తినియోజకవర్గఅభివృద్ధికిసంబంధిం చిన పలు అంశాలపై విన్నవించినట్లుఎమ్మెల్యే యశశ్విని రెడ్డి.తెలిపారు.

## వేరుశెనగ పంట సాగుపై శిక్షణ కార్యక్రమం

**రంగశాయ్‌పేట: –నవభూమి:** పీవీ నరసింహారావు తెలంగాణ పశు వైద్య విశ్వవిద్యాలయం పరిధిలోని మమునూర్ కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం కృష్ణోన్నతి యోజన పథకం కింద వేరుశెనగ పంట సాగుపై శిక్షణ కార్యక్రమం నిర్వహించింది.ఈ కార్యక్రమానికి కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్, ప్రధాన శాస్త్రవేత్త డా.రాజన్న ముఖ్య అతిథిగా హాజరై కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో అమలవుతున్న కృష్ణోన్నతి యోజన పథకం భాగంగా వేరుశెనగ, ప్రొద్దు తిరుగుడు పంటలను సాగు చేసి సుస్థిరత సాధించాలని కోరారు. ప్రస్తుతం భారత దేశం ఇతర దేశాల నుంచి 57 శాతం వంట నూనెలను దిగుబడి చేసుకుంటుందన్నారు. కాబట్టి వేరు శెనగ, ప్రొద్దు తిరుగుడు పంటలలో సుస్థిరత సాధించి దిగుబడి పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా సేద్య విభాగపు శాస్త్రవేత్త ప్రస్తుతం వేరుశెనగ పంట పూత దశలో ఉన్నందున జిప్సం ఎకరానికి 200 కేజీల వేయాలని కోరారు. అనంతరం సస్య రక్షణ శాస్త్రవేత్త డా. రాజు ప్రస్తుతం వేరుశెనగ పంటలో పొగాకు లద్దే పురుగు, ఆకుముడుత, కొల్లార్ రాట్ ఆశించే అవకాశం ఉన్నందున సస్య రక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. చివరగా శాస్త్రవేత్త రైతులు అడిగిన సమస్యలకు సమాధానాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సుమారుగా వంద మంది వేరు శెనగ రైతులు, యంగ్ ప్రొఫెషనల్ సాయి చంద్ పాల్గొన్నారు.

